


# కథాసమీక్ష – ..

*కథ :* అసూయ

*రచన :* ప్రతాప వెంకట సుబ్బారాయుడు

*సమీక్షకులు :* రాచమళ్ళ ఉపేందర్

*గోతెలుగు 63వ సంచిక!*


మంచి ఊహ, దానికి తోడు జీవితానుభవం, తీసుకున్న వస్తువు పట్ల సంపూర్ణ అవగాహన ఉన్న రచయితల కలం నుండి జాలువారిన కథలు కమ్మని సువాసనలను వెదజల్లుతాయి. పాఠకులను పారవశ్యంలో ముంచెత్తుతాయి. కథలో చదివిన పాత్రలు గుర్తొచ్చినప్పుడల్లా మనసులో గిలిగింతలు కలుగుతాయి. ఇలాంటి కథలు చాలా అరుదుగా కనిపిస్తాయి. ఈ కోవకు చెందినదే గోతెలుగు వార పత్రికలో ప్రచురితమైన "అసూయ" కథ. ఈ కథకు గీసిన చిత్రం బహు చక్కగా ఉందనటం అతిశయోక్తి కాదు.


మేనరికం అనే మంచి వస్తువుని తీసుకొని, చక్కటి కథనంతో... సరదా సన్నివేశాలు, సంభాషణలతో కథ సాగిన తీరు అద్భుతం. మేనరికం వివాహం చేసుకోవడం వల్ల పిల్లలు సరిగా పుట్టరనే కారణంతో ప్రాణానికి ప్రాణంగా ప్రేమించిన మరదలును కాదని, వైష్ణవిని పెళ్ళి చేసుకుంటాడు కథా నాయకుడు. పెళ్ళై సంవత్సరం గడిచిన తర్వాత ఇంటికి వచ్చిన మరదలు తమ మధ్య ఉన్న ప్రేమానుబంధాల్ని వైష్ణవి ముందు ప్రస్తావించడంతో, అలిగి పుట్టింటికి వెళ్ళిపోతుంది వైష్ణవి. అక్కడి నుండి భార్య లేని భర్తకు ఎన్ని కష్టాలో రచయిత వర్ణించిన తీరు కడుపుబ్బా నవ్విస్తోంది.

చివరకూ తనకూ మరదలుపై ఎటువంటి అభిప్రాయం లేదని, పెళ్ళితోనే మరదలును నా మనసు నుండి వెళ్ళిపోయింది భార్యను కాకపట్టడంతో కథ సుఖాంతం అవుతుంది.

హద్దులు దాటని శృంగారాన్ని, మనసుకు హత్తుకునేలా పి.వి. సుబ్బారాయుడు గారు రాసిన ఈ కథ మంచి అనుభూతిని పంచే అత్యుత్తమ కథ అనటంలో సందేహం లేదు.

*ఈ క్రింద లింకులో ఈ కథ చదివెయ్యండి మరి...*http://www.gotelugu.com/issue63/1727/telugu-stories/jelocy/






**3 Comments**

Sort by Oldest

Add a comment...

**Rachamalla Upendar** · Works at Khammam
నా సమీక్షను ప్రచురించిన గోతెలుగు సంపాదకులకు దన్యవాదములు.
Unlike · Reply · 2 · 5 hrs

**Subbarayudu Prathapa Venkata** · Bhavan's Sri Ramakrishna Vidyalaya
కృతజ్ఞతలు!
Like · Reply · Just now

**Kbk Krishna** · Govt Arts College, Rajahmundry
Upendar gaaru--- Asooya katha nu chaala baga smeeksha chesaaru. Nenu venakki velli katha vivaramga chdivaanu. Subbarayudu garu katha ni chaala rasavatharam ga, stree manastatva chitreekarana tho adbhutamga rachinchaaru.
Mithrulu Subbarayudu gariki, meeku naa hrudayapoorvaka ABHINANDANALU
Unlike · Reply · 1 · 1 hr

**Subbarayudu Prathapa Venkata** · Bhavan's Sri Ramakrishna Vidyalaya
కృతజ్ఞతలు!
Like · Reply · Just now

**Subbarayudu Prathapa Venkata** · Bhavan's Sri Ramakrishna Vidyalaya
ఒక కథ ప్రచురితమవడమే కాదు, దానికి పాఠకుల, సమీక్షకుల మార్కులు పడ్డప్పుడే మంచి కథ అవుతుంది. ఈ కథను సమీక్షించి మంచి కథను చేసిన శ్రీ రాచమళ్ల గారికి, పత్రిక సంపాదక వర్గానికి హృదయపూర్వక కృతజ్ఞతలు!
Like · Reply · 1 min

Facebook Comments Plugin